# జలజీవని కార్యక్రమం అమలులో

# వి.ఓ. పాత్ర బాధ్యతలు


వాసన్

వాటర్‌షెడ్ సపోర్ట్ సర్వీసెస్ అండ్ యాక్టివిటీస్ నెట్‌వర్కు

12-13-452, వీధి నెం.1, తార్నాక, సికింద్రాబాదు- 500 017

ఫోన్: 27015 295/27015296

| సెషన్ | విషయం | సమయం | పద్ధతి | కా. వ. | రీ. మె. |
|---|---|---|---|---|---|
| 1 | పరిచయాలు, బాధ్యతలు | 45ని. | ఆట | - | - |
| 2 | నీటినిల్వ కార్యక్రమం అమలుకు విఓ అవసరం | 45ని. | పె.గ్రూ.చ. | విఓనిర్మాణం పోస్టర్, మార్కర్లు బొమ్మల కార్డులు చార్టులు | |
| 3 | నీటినిల్వ అనగానేమి, ఉద్దేశాలు ఏమి? | 1గంట | త్రీడిమోడల్, ఆకుపద్ధతి | ఒక ఆకు మార్కర్లు,బ్రౌన్‌షీట్లు | నీటినిల్వ బ్రోచర్ |
| 4 | నీటినిల్వలోగ్రూపులు | 3గంటలు | నందిపేట పోస్టర్‌పై చర్చ | నందిపేట పోస్టర్లు మార్కర్లు,బ్రౌన్‌షీట్లు | |
| 5 | నీటినిల్వలో నిధులు | 30ని. | పోస్టర్ ఉపయోగించి చెప్పటం | నిధుల పంపిణీ పోస్టర్ | |
| 6 | గ్రామ సంఘం యొక్క బాధ్యతలు | 2గంటలు | చి.గ్రూ. కథ విశ్లేషణ | సిడి / బొమ్మలకథ | |
| 7 | సమీకరణ, ఫీడ్‌బ్యాక్ ముగింపు | 45ని. | ప్లీనరీ చర్చ | | |

## జలజీవని కార్యక్రమం అమలులో వి.ఓ. పాత్ర బాధ్యతలు

**ఉద్దేశం:**

1 సభ్యులకు జలజీవని కార్యక్రమం అమలు పర్చటానికి వి.ఓ. ఆవశ్యకత, నిర్మాణం, విధులపై అవగాహన కల్పించటం

2 నీటినిల్వ కార్యక్రమంలో వివిధ గ్రూపులు, వి.ఓ. బాధ్యతలు, భాగస్వామ్యం గూర్చి తెల్సుకోవడం

**కాలవ్యవధి: రెండురోజులు**

## సెషన్-1

**పరిచయాలు: శిక్షణ కార్యక్రమం ఉద్దేశం**

**సెషన్ ఉద్దేశం: ఒకరితో ఒకరు కలిసి మెలిసే విధంగా స్నేహపూరిత వాతావరణం కల్పించటం**

**పద్ధతి: ఆట**

**సమయం: 300 నిమిషాలు**

వివరణ: గ్రూపు సభ్యులందరిని గుండ్రంగా నిలబెట్టి గ్రూపు సైజును బట్టి మొత్తం రెండు సమాన గ్రూపులుగా చేసి (ఉదా: 30 ఉంటే 15 చొప్పున రెండు(గ్రూపులు) రెండు గ్రూపులను 1నుండి 15వరకు నంబర్లు చెప్పించి ఒకే నంబరు గల వారిద్దరిని కలిసి ఒకరిగురించి మరొకరు తెలుసుకొని తిరిగి పెద్ద గ్రూపులోకి వచ్చి వారు తెలుసుకున్న విషయాలను చెప్పించాలి.

కావలసిన వస్తువులు: ఏమీలేవు

**ముఖ్య ప్రశ్నలు: పరిచయాలలో మాట్లాడవలసిన విషయాలు**

1 పేరు

2 చేస్తున్న పని గురించి

3 కుటుంబం గురించి

**ఫెసిలిటేటర్‌కు సూచనలు:**

ఈ ఆట ద్వారా గ్రూపు ఎలాంటిది అనే విషయం తెలుసుకోవచ్చు. ఎలాంటి మనస్తత్వం వారు వచ్చారో తెలుసుకోవాలి. అందరితో కలుస్తున్నారా లేదా చూసుకోవాలి.

**శిక్షణా కార్యక్రమంలో నేర్చుకోదలచిన విషయాలు, బాధ్యతలు**

**పద్ధతి: ప్లీనరీ చర్చ**

**సమయం: 30 నిమిషాలు**

**ఫెసిలిటేటర్‌కు సూచనలు:**

సభ్యులు చెప్పేటప్పుడు వివరాలను ఒక చార్టుపై రాసి శిక్షణకు సంబంధించిన అంశాలు ఏవైతే వస్తాయో వాటిని ఈ రెండు రోజుల శిక్షణా కార్యక్రమంలో తెలియచేస్తామని చెప్పాలి. శిక్షణ ఉద్దేశాన్ని ముందుగానే చేస్తే సభ్యులకు ఏ విషయంపై తెలుసుకోవచ్చు అన్నది అవగాహన ఏర్పడుతుంది. దానివల్ల శిక్షణ ప్రణాళికలో లేని అంశాల గురించి చర్చ జరగటానికి అవకాశాలు తగ్గి సమయం కలిసి వస్తుంది / తగ్గుతుంది.

**బాధ్యతలు ఇవ్వటం:**

శిక్షణ జరిగే రెండు రోజులలో రిపోర్టు రాసే బాధ్యతను చదువుకున్న వారికి అప్పగించాలి.
మోడరేటర్ సమయానికి అందరూ వచ్చేలా, వాదనలు ఎక్కువ సమయం తీసుకోకుండా చేయగలిగేటట్లు చూసే బాధ్యత ఒకరికి అప్పచెప్పాలి.

**శిక్షణలో కట్టుబాట్లు (నియమ నిబంధనలు)**

సమయాన్ని పాటించడం
విషయాన్ని చర్చిస్తున్నప్పుడు అందరూ పాల్గొనటం మొదలైనవి సభ్యులకు తెలియచేయాలి.

## సెషన్-2

**ఉద్దేశం : నీటినిల్వ కార్యక్రమం అమలుకు గ్రామ సంఘం ఎందుకు అనే విషయంపై అవగాహన ఏర్పడుతుంది.**
**విషయం: వాటర్‌షెడ్ కార్యక్రమం అమలుకు విఓ అవసరం**
**పద్ధతి: పెద్ద గ్రూపు చర్చ, లెక్చర్**
**కావలసిన వస్తువులు: విఓ నిర్మాణం, పోస్టరు, చార్టులు, మార్కర్స్, బొమ్మల కార్డులు**
**సమయం: 45 నిమిషాలు**
**వివరణ: ఫెసిలిటేటర్ సభ్యులను ముందుగా ఈ కీలక ప్రశ్నలను అడిగి వచ్చిన సమాధానాలను చార్టుపై పెట్టాలి. (బొమ్మలతో పోల్చి)**
**కీలక ప్రశ్నలు:**

ఎ) గ్రామ సంఘం, స్వయం సహాయక సంఘాలు చేసే పనులు ఏమిటి?
బి) గ్రామంలో స్త్రీలు అందరు కలిసి చేసే పని ఏమిటి?

వచ్చిన సమాధానాలను మీ దగ్గర వున్న బొమ్మలతో పోల్చి వాటిని గ్రామ సంఘం చేస్తే పనుల కింద అతికించాలి. వాటర్‌షెడ్‌లో చేపట్టే పనులను కూడా బొమ్మలతో పోల్చి ఇంకొక చార్టుపై వేరుగా అతికించాలి.

**వివరణ:**

వాటర్‌షెడ్‌లో చేపట్టవలసిన పనులకు విఓ చేపట్టే పనులకు దగ్గర పోలికలు వున్నాయని తెలియచేయాలి. విఓ

చేపట్టే పనులలో వాటర్‌షెడ్‌ను ఒక కార్యక్రమంగా చెప్పి ఈ కింది విధంగా వివరణ ఇవ్వాలి.
నీటినిల్వ కార్యక్రమం ఐదు సంవత్సరాలు నడుస్తుంది. ఈ ఐదు సంవత్సరాల కార్యక్రమంను గ్రామంలో అవసరాలకు, పరిస్థితులకు అన్వయించుకుంటూ ఎప్పటికప్పుడు ప్రణాళిక తయారు చేసుకుంటూ, ఆర్థిక లావాదేవీలను చేపట్టి ముందుకు తీసుకువెళ్ళాల్సిన అవసరం వుంటుంది. గ్రామంలో ఆ విధంగా సుస్థిరతను కలిగి వున్న సంస్థ గ్రామసంఘం నీటినిల్వ కార్యక్రమాన్ని గ్రామ సంఘమే ఎందుకు చెయ్యాలి.
గ్రామంలో సభ్యులందరూ ఇందులో సభ్యులుగా వుంటారు కనుక అన్ని కుటుంబాల అవసరాలను చూడటానికి అవకాశం వుంటుంది.

ఆడవాళ్ళు ముందు నుండి ఎన్నో బాధ్యతలను చేపట్టి కుటుంబాన్ని ముందుకు తీసుకువెళ్తున్నారు కాబట్టి ఈ బాధ్యతను కూడా విజయవంతంగా చేపట్టే అవకాశాలు ఎక్కువ.
స్వయం సహాయక సంఘాలతోనూ, గ్రామ సంఘంలోనూ ఆర్థిక లావాదేవీలు ప్రధానమైన సేవలుగా వుంటాయి. నీటినిల్వ కార్యక్రమంలో కూడా ఆర్థిక లావాదేవీల అవసరం, వనరులను అభివృద్ధి పరచుకోవటానికి వివిధ సంస్థలతో, వ్యక్తులతో కలిసి పని చెయ్యాల్సిన అవసరం. ప్రణాళికల తయారీ, ఆమోదం, అమలు ముఖ్యమైన అంశాలు. ఒక గ్రామ సంఘం బలంగా ఉండి గ్రామ అభివృద్ధికి పని చెయ్యడానికి పై పనులను చేపట్టాలి. బాహ్య సంస్థలతో పనిచేసే అనుభవం, అందరూ కలిసికట్టుగా వుండే అనుభవం గ్రామ సంఘానికే ఉన్నాయి కనుక నీటినిల్వ కార్యక్రమాన్ని గ్రామ సంఘం ద్వారా అమలు పర్చాలని నిర్ణయించడం జరిగింది.

పై విషయాలను చెప్పేటప్పుడు సభ్యుల నుండి కీలకప్రశ్నలకు వచ్చిన సమాధానాలను కూడా జతపరుస్తూ, గ్రామంలో పరిస్థితులను అన్వయిస్తూ తెలియచేయాలి.

## సెషన్ - 3

**విషయం:** నీటినిల్వఅంటే ఏమిటి

**ఉద్దేశం:** నీటినిల్వ ఉద్దేశాలు గురించి తెలుసుకుంటారు

**పద్ధతి:** లెక్చర్, 3డి మోడల్, ఆకు

**రీడింగ్ మెటీరియల్: బ్రోచర్**

**సమయం: 1 గంట**

**కావలసిన మెటీరియల్:** బోర్డు, బ్రౌన్‌షీట్స్, పెన్నులు

**వివరణ:** బయటకు తీసుకొని వెళ్ళి నీటినిల్వ ప్రాంతాన్ని చూపిస్తూ నీటినిల్వ గురించి వివరించాలి

**నీటినిల్వ అనగా:**

1 నీటినిల్వ అంటే నీటి పరివాహక ప్రాంతం ఒక ప్రాంతంలో పడిన వర్షం నీరు ఎక్కడి నుండి బయటికి పోతుందో ఆ ప్రాంతాన్నంతా కలిపి నీటినిల్వ అంటారు. నీటినిల్వ కార్యక్రమం కోసం సుమారు 500 హెక్టార్ల (1250 ఎకరాల) విస్తీర్ణం గల నీటినిల్వ ప్రాంతాన్ని ఒక యూనిట్‌గా తీసుకుంటారు. వాన చినుకుపడ్డ చోటు నుంచి చినుకులన్నీ కలిపి నీరుపారడం మొదలుకాగానే నేలకోత ప్రారంభమౌతుంది. కిందకు వెళ్ళిన కొద్ది నీటి పరిమాణం, వేగం పెరుగుతుంది. భూమి కోత ఎక్కువ అవుతుంది. దానిని

ఆపాలంటే నీటి చుక్క పడ్డచోటునే దీనిని అదుపు చేయాలి. అలా భూమిసారం నిలుస్తుంది. ప్రతి నీటి చుక్క సద్వినియోగమవుతుంది. పారే నీరుకు ఎక్కడెక్కడి నుంచి నీరు వచ్చి చేరుతుందో ఆ ప్రాంతమంతా నీటినిల్వగా గుర్తించేది అందుకోసమే . . .

1 నీటినిల్వ - ముఖ్యభాగాలు

2 రిడ్జిలైన్ - ఎత్తు ప్రాంతం

3 నీరు పారే మార్గం

4 ఔట్‌లెట్ (నీరు బయటకు పోయే మార్గం)

5 ఇదంతా వివరించిన తరువాత వాటర్‌షెడ్ అనగా అర్థమైంది లేనిది ఒకసారి ఫెసిలిటేటర్ చెక్ చేసుకోవాలి. కనీసం కొంతమందైనా చెప్పగలగాలి.

6 నీటినిల్వ ఉద్దేశాలు వివరించే ముందు సహజవనరుల సమస్యలు గురించి ఒకసారి గుర్తు చేసుకోవాలి ఆ తరువాత నీటినిల్వ ఉద్దేశాలు సభ్యులను అడుగుతూ బోర్డుపై రాయాలి. వచ్చిన విషయాలన్నింటిని సమీకరణ చేసి వాటర్‌షెడ్ ఉద్దేశాలు చెప్పాలి.

**నీటినిల్వ ఉద్దేశాలు:**

- నేల, నీరు, వృక్ష సంపదల సక్రమ వినియోగం
- పేదలకు, మహిళలకు బతుకుతెరువు అవకాశాలు కల్పించడం
- ఆదాయ ఉపాధి అవకాశాలు పెంచడం
- స్థానిక సాంప్రదాయ విజ్ఞానానికి ప్రోత్సాహం
- పనులు, ఆస్తుల నిర్వహణ మరమ్మతులకు ప్రజలే పూర్తి బాధ్యత వహించడం
- భూమి నీటి వనరుల అభివృద్ధి లాభాలను ప్రాధాన్యతల పరంగా పంపిణీ చేయడం
- తమ సమస్యల తామే తీర్చుకోవడంలో ప్రజల సామర్థ్యాలను పెంచడం

**ఫెసిలిటేటర్‌కు సూచనలు:**

- పై ఉద్దేశాలన్ని సభ్యులకు అర్థమయ్యే రీతిలో తెలియచేయాలి
- అందరిన ఒకొక్క ఉద్దేశం అడిగి తెలుసుకోవాలి
- అందరికి పూర్తిగా ఉద్దేశాల పట్ల అవగాహన కల్గిందా లేదా చెక్ చేసుకొని సెషన్ ముగించాలి

## సెషన్ -4

**విషయం: వాటర్‌షెడ్‌లో గ్రూపులు**

**ఉద్దేశం: వాటర్‌షెడ్‌లో ఏ ఏ గ్రూపుల వుంటాయో తెల్సుకుంటారు**

**పద్ధతి: నందిపేట కేస్‌స్టడీ చిత్రాలు విశ్లేషణ**

**సమయం: మూడు గంటలు**

**కావలసిన వస్తువులు: నందిపేట చిత్రీకరణ పోస్టర్ (ఎ3సైజ్) వాటర్‌షెడ్ ఉద్దేశాల బ్రోచర్ , బ్రౌన్‌షీట్లు, మార్కర్లు**

**వివరణ:**

గ్రూపు సభ్యులను నాలుగు చిన్న గ్రూపులుగా చేసి ఒక్కొక్క గ్రూపుకు ఒక్కొక్క పోస్టర్ ఇచ్చి ఆ పోస్టర్‌లో కనిపిస్తున్న అన్నింటిని పరిశీలించి ఏమేమి ఆ బొమ్మలో వున్నాయో చర్చించి బ్రౌన్‌షీట్‌పై రాయమని చెప్పాలి.

**ఫెసిలిటేటర్‌కి సూచనలు:**

1 గ్రూపులో కొద్దిగా రాయగల్గిన వాళ్ళని, చదవగలిగిన వాళ్ళని సభ్యులను చిన్న గ్రూపులలో ఫెసిలిటేట్ చేయమని చెప్పాలి.

2 చిన్న గ్రూపు చర్చలకు 30నిమిషాలు కేటాయించి పూర్తయిన తరువాత ప్రజంటేషన్ చేయమని చెప్పాలి.

3 అన్ని గ్రూపులు ప్రజంటేషన్ అయిన తరువాత ఫెసిలిటేటర్ సమీకరణ చేయాలి.

4 రెండవ రౌండులో గ్రామంలోని వనరులు, వాటికొచ్చిన సమస్యలు గురించి, వాటిపై ఆధారపడిన కుటుంబాలు గురించి తెల్సుకున్నారు కదా ఈ పరిస్థితిలో గ్రామం వుంటే విఓగా మీరు ఏం చేస్తారు? అన్న ప్రశ్న వేసి చర్చ పెట్టాలి.

5 ఈ చర్చలో అందరు పాల్గొనేటట్లు ఫెసిలిటేటర్ చూడాలి.

**నందిపేట పోస్టర్ నుండి వచ్చే అంశాలు**

| వనరులు | వనరులకు వచ్చే సమస్యలు | ఆధారపడిన కుటుంబాలు |
|---|---|---|
| అడవి | అడవి తరగిపోవడం | రైతులు, గొర్రెల కాపర్లు, మహిళలు |
| చెరువులు | గండిపడి తెగటం, | చేపలు పట్టే వాళ్ళు, రైతులు |
| భూమి | సారం లేకపోవడం | రైతులు |
| గైరాన్‌భూమి | పంటలు పండకపోవడం | సన్న, చిన్న కారు రైతులు, చేపలుపట్టేవాళ్ళు |
| పశువులు | రోగాలు రావడం | చిన్న రైతులు |
| నైపుణ్యం కల్గినవాళ్ళు | పని దొరకక, వలసవెళ్ళడం | తాపీ పనివాళ్లు, కుండలు చేసేవాళ్ళు |
| మహిళ గ్రూపులు | మగవాళ్ళ పెత్తనం | మహిళలు |
| కూరగాయలు | మార్కెట్ సౌకర్యం లేకపోవడం | ఆదర్శరైతులు |

ఫెసిలిటేటర్ నందిపేట పోస్టర్ నుండి పైన పేర్కొన్న అంశాలను ప్రజంటేషన్‌లో వచ్చినవా రాలేదా గమనించి పై అంశాలన్నింటిని అన్ని గ్రూపుల నుండి సమీకరణ చేసి చెప్పాలి.

**కీలకమైన ప్రశ్నలు:**

కేస్‌స్టడీ చర్చ ఆధారంగా వచ్చిన విషయాలను బట్టి ప్రజలను గ్రూపులుగా చేస్తే ఎవరిని ఏ ఏ గ్రూపులుగా చేస్తారు?

**గమనిక:**

**ఈ సెషన్‌ని ఫెసిలిటేట్ చేసేముందు ఫెసిలిటేటర్ ప్రక్రియల మార్గదర్శక సూత్రాలలో 5వ అధ్యాయం, కరువు నుంచి కలిమికి తప్పనిసరిగా చదవాలి.**

ఫెసిలిటేటర్ ముఖ్యంగా వినియోగదారుల బృందాలంటే ఎవరు? స్వయం సహాయక సంఘాలు అంటే ఎవరు? ప్రత్యక్షంగా ఆధారపడిన వారిని వినియోగదారుల బృందాలని, పరోక్షంగా ఆధారపడిన వారిని స్వయం సహాయక సంఘాలని ప్రక్రియల మార్గదర్శక సూత్రాలలో చెప్పిన విధంగా యుజి సభ్యులు ఎస్‌హెచ్‌జిలలోను ఎస్‌హెచ్‌జి సభ్యులు, యుజిలలోను వుండాలి అనగా యుజి సభ్యులు ఎస్‌హెచ్‌జిలుగా ఎదగాలి అనగా వారే స్వయంగా మార్కెట్ చేసుకోని పొదుపు చేసుకోవాలి. ప్రతి యుజి కూడా ఎస్‌హెచ్‌జిలాగా పేరు, నాయకులు, కట్టుబాట్లు, పుస్తకాలు ఉండాలి అని వారికి చెబుతూ సెషన్ ముగించాలి.

## సెషన్ - 5

**విషయం: వాటర్‌షెడ్‌లో నిధులు**

**ఉద్దేశం: నిధులు గురించి తెల్సుకుంటారు**

**సమయం: 30 నిమిషాలు,**

**పద్ధతి: పోస్టర్ ఉపయోగించి చెప్పడం**

**కావలసిన వస్తువులు: నిధుల పంపిణీ పోస్టర్**

**వివరణ: ఫెసిలిటేటర్ నిధుల పంపిణీ పోస్టర్‌లోని బొమ్మలను చూపిస్తు ఏ పనికి ఎంత నిధి కేటాయించబడింది ఎవరెవరికి ఇవ్వాలి, ఎలా ఇవ్వాలి అనే విషయం వివరించాలి.**

**ఈ సెషన్‌లో చెప్పాల్సిన కీలకమైన అంశాలు**

- అప్పు రూపంలో కాకుండా గ్రాటు రూపంలో వెళ్తుంది. ఈ నిధిని విరాళాలు చెల్లించిన తరువాతనే విఓ మంజూరు చేయాలి
- సహజ వనరులకు సంబంధించిన 15లక్షలు నిధిని ఏ నిధి పంపిణీ అయినసరే ప్రణాళికల ఆమోదం తరువాతనే జరగాలి
- ఉత్పాదకత పెంపుదలకి సంబంధించిన 9లక్షల నిధి అప్పు రూపంలో ప్రణాళిక ఆమోదం తరువాత జరుగుతుంది. వడ్డీతో సహ ఈ నిధిని తిరిగి చెల్లించాలి
- ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకు వచ్చే నిధిని 4లక్షలను ముందుగా నిరుపేదలకు అప్పు రూపంలో ప్రణాళికల ఆధారంగా ఇవ్వాలి. నిరుపేదలు తిరిగి చెల్లించిన తరువాత మిగిలిన వారికి ఇవ్వాలి. ఈ ప్రణాళికల అన్ని స్వయం సహాయక సంఘాల నుండి వస్తాయి.

- కమ్యూనిటీ సామర్ధ్య పెంపుదల నిధి 3లక్షలు అమలుపరిచే పిఐఎకు ప్రణాళిక ఆధారంగా పిడి మంజూరు చేయడం జరుగుతుంది
- డబ్ల్యుడిటిల జీతాలు, నిర్వహణ ఖర్చుల పరిపాలన నిధి 3లక్షలు పిఐఎకు ఇవ్వడం జరుగుతుంది.
- ఫెసిలిటేటర్ నీటినిల్వ కార్యక్రమ నిధులు దేనికి ఎంత ఎవరు ఖర్చు పెడతారు అన్న విషయం గ్రూపు సభ్యులకు అర్ధమయ్యేటట్లు చెప్పి అర్ధం చేసుకున్నారా లేదా ఒకసారి వారిని అడిగి తెలుసుకుని సెషన్ ముగించాలి.

## సెషన్ - 6

**ఉద్దేశం: సభ్యులు నీటినిల్వ కార్యక్రమంలో గ్రామ సంఘం పాత్ర, బాధ్యతల గురించి తెలుసుకుంటారు**
**విషయం: గ్రామ సంఘం యొక్క బాధ్యతలు**
**పద్దతి: చిన్న గ్రూపులో కథ విశ్లేషణ, ప్లీనరీ**
**సమయం: రెండుగంటలు**
**కావలసిన మెటీరియల్ : సిడి, బొమ్మల కథ**

ముందుగా సభ్యులను మూడు గ్రూపులుగా చేసి వారికి అనగనగా ఒక గ్రామ సంఘం కథను ఇచ్చి చదవమనాలి తరువాత పెద్ద గ్రూపులో ఈ కింది ప్రశ్నలను అడగాలి.

1 కథ ఏం చెప్తుంది - ఎవరైనా ఒకరిని చెప్పమనాలి?
2 వాటర్‌షెడ్ కార్యక్రమంలో గ్రామ సంఘం ఏమేమి సేవలు అందిస్తోంది?
3 కార్యక్రమం అమలుకి వారేం చేశారు?
4 కార్యక్రమంలో ఇప్పటి వరకూ మీరేం చేశారు?

ఈ కథ ద్వారా వారేం తెలుసుకున్నారో అవే వారి బాధ్యతలని తెలియచేసి సెషన్‌ను ముగించాలి.

**కథ**

అనగనగా ఒక ఊర్లో స్వయం సహాయక సంఘాలు వున్నాయి. వారంతా కలిసి వారి గ్రామానికి ఒక పెద్ద సంఘం అంటే గ్రామ సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. గ్రామ సంఘంలో సభ్యులు సంఘాలతో వున్న వారే కావాలి అని అనుకున్నారు. సభ్యులు కావాలనుకునే వాళ్ళు 50రూపాయలు సభ్యత్వ రుసుంను చెల్లించారు. అదే విధంగా 300రూపాయలు వాటా ధనాన్ని చెల్లించారు. ఈ డబ్బులన్నింటిని గ్రామ సంఘం పేరుమీద తెరిచిన బ్యాంకు ఖాతాలో జమ చేసుకున్నారు. మొత్తం స్వయం సహాయక సంఘాల సభ్యులందరూ కలిసి 15మందితో ఒక కార్యనిర్వాహక కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. వీరినుండి 5గురిని ఎన్నుకుని అధ్యక్షురాలు, సెక్రటరీ, కోశాధికారి, ఉప అధ్యక్షురాలు, ఉప కార్యదర్శిగా నియమించారు. గ్రామ సంఘం సవ్యంగా నడవటానికి వీరందరికీ బాధ్యతలను అప్పజెప్పారు.

ఇలా 6నెలలు గడిచింది గ్రామ సంఘానికి బ్యాంకుల నుండి ఋణాలు వచ్చాయి అదే విధంగా

జలజీవనిలో నీటినిల్వ కార్యక్రమాన్ని అమలుపరిచే కార్యక్రమం కూడా వచ్చింది. కార్యక్రమాలన్నీ గ్రామసంఘం పనితీరును బట్టి ఇవ్వడం జరిగింది. దీంతో గ్రామ సంఘంలోని సభ్యులందరూ తమ బలాన్ని నిరూపించుకోవాలి, చక్కగా అమలు పరిచి ప్రజలతో గ్రామ సంఘం పట్ల నమ్మకాన్ని పెంచాలని నిర్ణయించుకున్నారు.

ముందు శిక్షణల ద్వారా వాటర్‌షెడ్ కార్యక్రమం గురించి, నిధుల గురించి తెలుసుకున్నారు. అప్పటికే అమలులో ఉన్న కార్యక్రమాన్ని దగ్గరే గ్రామంలో వెళ్ళి చూసి వచ్చారు. తరువాత గ్రామానికి తిరిగి వచ్చి వారు ఏమేమి పనులు చెయ్యాలో చర్చించుకుని ఎన్‌జిఓ కార్యకర్తల సహాయంతో ఒక ప్రణాళిక తయారు చేసుకున్నారు. గ్రామ పంచాయితీ సమావేశానికి హాజరయి వారు చూసిన వాటర్‌షెడ్ కార్యక్రమం వివరాలను తెలియచేశారు.

- డబ్ల్యుడిటి సహాయంతో బ్యాంకు మేనేజరుని కలిసి వారి బ్యాంకు ఖాతాలను తెరిచారు.
- ఉత్పాదకత పెంపుదల నిధుల కోసం - అధ్యక్షురాలు, డబ్ల్యుడిటి సంతకదారులుగా
- పనుల అమలు / సహజ వనరుల యాజమాన్యంకు ఖాతా అధ్యక్షురాలు, డబ్ల్యుడిటిలు సంతకం దారులుగా

డబ్ల్యుడిటి సహాయంతో గ్రామంలో వాటర్‌షెడ్ పనులను గుర్తించి వాటికి సంబంధించి వినియోగదారుల బృందాలను స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేసుకున్నారు. డబ్ల్యుడిటి, విఓ కార్యనిర్వహక కమిటీ, బృందాలు కలిసి బృందాలలో సభ్యులకు ఉన్న సమస్యలను గుర్తించి వాటిని ఎదుర్కొనే విధంగా పనులను గుర్తించి ప్రణాళిక తయారు చేసి పిడి అనుమతి తీసుకుని, నిధులను మంజూరు చేయించుకున్నారు. విరాళాలను సమీకరించి బ్యాంకు ఖాతాలో జమచేసి కార్యక్రమంలో భాగంగా గుర్తించిన పనులను మొదలుపెట్టారు.

- పనులన్నీ పేదల ద్వారానే చేయించారు
- కాంట్రాక్టర్లను, యంత్రాలను గ్రామానికి రానివ్వలేదు
- విరాళాలు చెల్లించిన తరువాతే పనులను మొదలుపెట్టారు.
- ప్రతి సమావేశంలో వినియోగదారుల బృందాలను కూడా ఆహ్వానించి పనులు ప్రగతిని పరిశీలించుకున్నారు.

తరువాత డబ్ల్యుడిటి, విఓ కమిటీ వినియోగదారుల బృందాల కుటుంబాలతో కూర్చుని భూమిలో పంటల ఉత్పాదకత పెంచటానికి విత్తనాలు విధానాలపై చర్చించి ఎంత అప్పు కావాల్సి వుంటుందో అంచనావేసి, ఎప్పటికి కావాలో తెలుసుకుని అప్పు పత్రాన్ని తిరిగి చెల్లించేందుకు కట్టుబాట్లతో సహా రాసి గ్రామ సంఘానికి మంజూరు కోసం సమర్పించి అప్పులను పొందారు. అప్పు మంజూరు తరువాత రైతు కుటుంబం చేపట్టిన పనిని పర్యవేక్షించారు.

ఇవేకాక విఓ మూలనిధికి సంబంధించి ప్రతి స్వయం సహాయక సంఘంతో కూర్చుని ముందు నిరుపేదలను గుర్తించి వారు చేపట్టాలనుకున్న పని అందుకు ఎంత ఖర్చు అవుతుంది, చేపట్టబోయే పని సభ్యురాలికి లాభదాయకమా కాదా తెలుసుకుని ఎప్పుడు మొదలు పెట్టాలనుకున్నారు, ఎలా చెల్లిస్తారో ఒక

ప్రణాళికను తయారు చేసి గ్రామ సంఘం యొక్క సమావేశంలో ఆమోదంకు సమర్పించారు. గ్రామ సంఘం ఆమోదించి అప్పులను స్వయం సహాయక సంఘాల ద్వారా సభ్యులకు అందేటట్లు చేశారు. వారి తిరిగి అప్పులను చెల్లించినపుడు మిగిలిన సభ్యులకు కొత్త ప్రణాళికలను చూసి మూలనిధి, వచ్చిన గ్రాంట్లు కలిపి అప్పులను, ఆర్థిక లావాదేవీలను చక్కగా చేసుకుని ప్రతి సమావేశంలోనూ చేపట్టిన పనులపై చర్చించుకుంటూ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్ళారు.

- మొత్తం డబ్బును అప్పులుగా ఇచ్చి అవి సవ్యంగా వడ్డీతో తిరిగి వచ్చేటట్లు చూసుకుని మూలనిధిని ఇతర నిధులను పెంచుకున్నారు.
- వివిధ సంస్థలతో అనుసంధానం ఏర్పరచుకుని ఉత్పాదకత పెంచే విధానాలను తెలుసుకొని అమలుపరిచి ఫలితాలను పొందేటట్లు చేశారు.
- పుస్తకాలను చక్కగా నిర్వహించుకుని నివేదికలను అధికారులకు పంపి మంచిపేరు తెచ్చుకున్నారు.

## సెషన్ - 7

విషయం: ఫీడ్‌బ్యాంక్, సమీకరణ, ముగింపు,

సభ్యులందరితో మొత్తం కార్యక్రమాన్ని చర్చిస్తూ సమీకరణ చేయాలి. తరువాత అందరి దగ్గర ఫీడ్‌బ్యాక్ తీసుకోని కార్యక్రమాన్ని ముగించాలి.

\- - -